## రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు.. ఇద్దరు మృతి, పలువురికి గాయాలు

సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ మండలం, గోపాలపురంలో రోడ్డు ప్రమాదం జరిగింది. అర్ధరాత్రి డివైడర్‌ను బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులు గరిడేపల్లి మండలం, కీతవారిగూడెం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ (26), శీలం ఉపేందర్ (24) గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాల్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. అలాగే మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణంలోని జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. మినీ డీసీఎం-కారు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, దేవాపూర్‌లోని అచ్యుతరావు గూడలోని ఓ ఇంట్లో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి పూరి గుడిసె దగ్ధమైంది.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :265 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 28-12-2024 | పేజీలు:4 వెల: 2.00


## పదవుల పండుగ.. పీసీసీ కార్యవర్గంలో వారికే ఛాన్స్




హైదరాబాద్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంపై కసరత్తు మొదలైందా? పీసీసీ కార్యవర్గంపై పార్టీ పెద్దలు ఫోకస్ పెడుతున్నారా? రాష్ట్రవ్యాప్తంగా పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు, యూత్ లీడర్లు పార్టీ పదవులపై ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తూన్నారు. పీసీసీ చీఫ్‌గా మహేష్ గౌడ్ బాధ్యతలు చేపట్టగానే కార్యవర్గంలో చోటు కోసం ఆశావహులంతా ప్రయత్నాలు ప్రారంభించారు. త్వరలోనే వారి ఎదురుచూపులకి ఎండ్ కార్డు పడే పరిస్థితి కనిపిస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు పీసీసీ కార్యవర్గం ఏర్పాటు దిశగా స్పీడ్ పెంచారంటున్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంపై రాష్ట్ర పార్టీ పెద్దలు కసరత్తు షురూ చేశారు. ఎప్పుడెప్పుడా అంటూ ఎదురుచూస్తున్న ఆశావహులకు కమిటీ, పార్టీ పదవులతో గుడ్ న్యూస్ త్వరలో చెప్పాలని రాష్ట్ర అధినాయకత్వం డిసైడ్ అయ్యిందంట. కొత్త పీసీసీ మహేష్ గౌడ్ బాధ్యతలు చేపట్టి 100 రోజులు పూర్తి అయినా ఇంకా కార్యవర్గం పై క్లారిటీ రాక పోవడంతో పదవులు ఆశిస్తున్న పార్టీ నేతల్లో ఒకింత అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాక, నామినేటెడ్ పదవులు దక్కక పార్టీ పదవులపై ఆశలు పెట్టుకున్న నాయకుల ఎదురుచూపులు తర్వలోనే ఫలిస్తాయంటున్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నామినేడెట్, పార్టీ పదవుల భర్తీలో జాప్యం చేస్తుండటంపై కాంగ్రెస్ శ్రేణులు నారాజ్‌గా కనిపిస్తున్నాయి. విడతల వారీగా నామినేటెడ్ పదవుల భర్తీ జరుగుతు న్నా.. ఇంత వరకు పాక్షికంగా వాటిని కేటాయించారన్న చర్చ జరుగుతోంది. వాటితో పాటు పార్టీ పరమైన పదవుల భర్తీ సంపూర్ణంగా చేయాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. దానికి సంబంధించి పార్టీ పెద్దలు రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, సీనియర్ మంత్రులు కసరత్తు మొదలు చేశారంట. పలుమార్లు సమావేశమైన ముఖ్యనేతలు.. పీసీసీ కార్యవర్గం కూర్పుని దాదాపు ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. పార్టీ పెద్దల నిర్ణయాన్ని ఢిల్లీ అధినాయకత్వం ముందు ఉంచడమే లేటు.. కార్యవర్గంపై క్లారిటీ వస్తుందని పార్టీలో టాక్ వినిపిస్తుంది. వారం రోజుల్లో రాష్ట్ర పెద్దలు ఫైనల్ చేసిన పీసీసీ కార్యవర్గం లిస్టును ఢిల్లీ పెద్దల ముందు పెడతారని అంటున్నారు. గత కొద్ది నెలలుగా ఢిల్లీ పెద్దల బిజీ షెడ్యూల్ కారణంగా ఫైనల్ డెసిషన్ డిలే అవుతుందన్న చర్చ జరుగుతుంది. ప్రస్తుతం కర్ణాటక సీడబ్ల్యూసీ సమావేశాల్లో ఢిల్లీ అగ్ర నేతలు బిజీగా ఉన్నారని, ఆ హడావుడి అయ్యాక అతి త్వరలోనే పార్టీ పెద్దలు కార్యవర్గం జాబితాతో ఢిల్లీ వెళ్లి ఆమోదముద్ర వేయించుకుని వస్తారని అంటున్నారు . ఆ క్రమంలో పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు మొదటి ప్రయారిటీ లభిస్తుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## మన్మోహన్‌సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు



హైదరాబాద్, డిసెంబర్ 27:మంచి మనసున్న నాయకుడుగా పేరున్న మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా అదే విధానాన్ని పాటించారు. ఎప్పటి నుంచో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణలో జరుగుతున్న బలిదానాలు, ఉద్యమాలను చూసిన ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సానుకూలంగా వ్యవహరించారు. జరిగిన ఆరవై ఏండ్ల సుదీర్ఘ పోరాటానికి మన్మోహనుడి ప్రభుత్వంలోనే ముగింపు లభించింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలోనే నెరవేరింది. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ డిసెంబర్ 9 ప్రకటన వెలువడింది. 1971లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని మాటతప్పిన కాంగ్రెస్ తప్పును 2014లో సరిదిద్ది, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన ఘనత ఆయనకు దక్కుతుంది. తన ప్రభుత్వానికి పూర్తిస్థాయి మెజార్టీ లేకున్నా అత్యంత వ్యూహాత్మకంగా తెలంగాణ బిల్లును ఉభయసభల్లో గట్టెక్కించారు. తెలంగాణ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆంధ్ర నేతలు, ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఏపీ నేతలు రాజీమానా చేస్తామని బెదిరించారు. అయినప్పటికీ మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. పార్లమెంటులో రచ్చజరిగినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేయించేందుకు మన్మోహన్ సింగ్ కీలక భూమిక పోషించారన్నారు అప్పటి కేంద్రహోంమంత్రి షిండే అన్నారు. ఇక అధికారం కోల్పోయాక కూడా విభజన సమస్యల పరిష్కారానికి మన్మోహన్ డిమాండ్ చేశారు. విభజన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. ఇక, దశాబ్దాల పాటు తెలంగాణపై కొనసాగిన అణచివేత, ఆర్థిక దోపిడీ, సామాజిక, సాంస్కృతిక వివక్ష తెలిసిన అతికొద్ది మంది జాతీయ నాయకుల్లో మన్మోహన్‌సింగ్ ముందు వరుసలో ఉంటారు. తెలంగాణ ఆకాంక్షలను, రాష్ట్రం ఆవిర్భవించకపోతే జరిగే అనర్థాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పూసగుచ్చినట్టు వివరిస్తే అర్థం చేసుకున్న మనసున్న పాలకుడు మన్మోహన్ సింగ్.

త్రిమూర్తుల కూర్పు.. డిసెంబర్ 9 ప్రకటన

తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న చేసిన ప్రకటనను త్రిమూర్తుల కూర్పుగా చెప్పుంటారు. ప్రకటన చేసింది నాటి హోంమంత్రి చిదంబరమే అయినా.. కేసీఆర్‌కు, మన్మోహన్ సింగ్‌కు మధ్య వారధిగా జయశంకర్ సార్ ఉన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మద్దతు కూడగట్టడంలో కేసీఆర్‌కు మన్మోహన్ సింగ్ సూచనలు చేశారు.

## పెంచిన వారే ధర్నాలు చేయడం సిగ్గుచేటు



అమరావతి, డిసెంబర్ 27: రాష్ట్రంలో కరెంట్ చార్జీల పెంపుపై వైసీపీ చేస్తున్న ధర్నాపై ఏపీ మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ హయాంలో పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ నేతలనే నిరసన చేయడం సిగ్గు చేటు అంటూ విమర్శలు గుప్పించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. తన పాలనలో రాష్ట్ర విద్యుత్ రంగంపై దాదాపు లక్షా 30 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. యూనిట్‌కు ఐదు రూపాయలకు దొరికే విద్యుత్‌కు బదులు 8 నుంచి 14 రూపాయల వరకు కొనుగోలు చేసి ప్రజలపైన జగన్ రెడ్డి మోయలేని భారాన్ని మోపారన్నారు. సోలార్, విండ్ ఎనర్జీ పీపీఎలను రద్దు చేసి రాష్ట్రానికి 10 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్తును జగన్ అందుబాటులో లేకుండా చేశారని విమర్శించారు. 2022 నుంచి 2024 వరకు రెండేళ్ల కాలానికి రూ.17 వేల కోట్ల ట్రూఅప్ ఛార్జీలను పెంచాలని అనాడే జగన్ సర్కార్ ఆమోదించిందన్నారు. ఆ ట్రూ అప్ ఛార్జీలనే రెండేళ్ల పాటు పెంచకుండా ప్రస్తుతం డిసెంబర్ నుంచి అమలు చేయాలంటూ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. తాను పెంచాలని సూచించిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా తానే పోరాటం చేయడం పిచ్చి తుగ్లక్ జగన్‌కు మాత్రమే చెల్లిందంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ విరుచుకుపడ్డారు.

జగన్ కొత్త డ్రామాలకు తెర: ప్రత్తిపాటి

పల్నాడు జిల్లా: ప్రజల చేతిలో క్షవరం అయినా జగన్ రెడ్డికి, వైసీపీ నేతలకు తత్వం బోధపడలేదని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా జగన్ రెడ్డి, అతడి టీమ్ పద్ధతి మార్చుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజల మద్ధతు చూసి ఓర్వలేక జగన్ కొత్త డ్రామాలకు తెరలేపారన్నారు. ప్రస్తుతం ప్రజలపై పడిన విద్యుత్ చార్జీల భారం జగన్ అవినీతి , అత్యాశల వల్లే అని వ్యాఖ్యలు చేశారు. తన పాలనలో జగన్ రాష్ట్ర విద్యుత్ రంగానికి చేసిన నష్టం రూ. 1,29,503 కోట్లు అని తెలిపారు. ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజల నడ్డివిరిచి మరీ జగన్ రూ.32,166 కోట్లు. దండుకున్నారన్నారు. తన పాలనలో జగన్ విద్యుత్ సంస్థలపై వేసిన అప్పులే రూ. 50 వేల కోట్లు అని తెలిపారు. అస్తవ్యస్త నిర్ణయాలు, అవినీతి అత్యాశతో రాష్ట్రాన్ని, విద్యుత్ రంగాన్ని నాశనం చేసిన ఘనత జగన్ దే అంటూ ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యలు చేశారు.

చంద్రబాబుకు ఏ సంబంధం లేదు: కాల్వ శ్రీనివాసులు

కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ ఓర్వటం లేదని రాయదుర్గం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు అన్నారు. మొన్న రైతు కోసం, ఇవాళ కరెంట్ చార్జీల పెంపుపై ర్యాలీ హాస్యాస్పదంగా ఉందన్నారు. కరెంట్ చార్జీల పెంపునకు చంద్రబాబుకు ఏ మాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాపాలే ఇవాళ ఛార్జీలు పెంపు పరిస్థితికి కారణమని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వమే విద్యుత్ కొనుగోలుకు ప్రతిపాదనలు ఇచ్చారని.. విద్యుత్ రంగాన్ని స్వార్థపూరిత ఆలోచలతో నాశనం చేశారన్నారు. అస్తవ్యస్త పాలనతో ప్రజలపై భారం మోపారని తెలిపారు. వైసీపీ చేసిన మోసానికి ఇవాళ వారే ర్యాలీలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మభ్యపెడుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డికి ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత లేదన్నారు. వైసీపీ ఆది నుంచి అసత్యాలు ప్రచారం చేస్తోందని.. దీన్ని ప్రజలు గమనించాలన్నారు. జగన్ పాపాలు కడిగేస్తూ.. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

## మన్మోహన్ సింగ్ కు రాష్ట్రపతి, ప్రధాని ఘన నివాళి





న్యూఢిల్లీ :మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహాన్ని నేటి ఉదయం హాస్పటల్ నుంచి ఇంటికి తీసుకొచ్చారు.. దీంతో ఆయన ఇంటికి పలువురు రాజకీయ నేతలు, ఇతరులు వెళ్లి నివాళులర్పిస్తున్నారు. ముందుగా రాష్ట్రపతి ముర్ము నేటి ఉదయాన్నే మన్మోహన్ ఇంటికి వెళ్లి సింగ్ భౌతికకాయంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. ఇక ప్రధాని మోదీ సైతం ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. మన్మోహన్ సింగ్ భార్యకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మోదీతో పాటు అమిత్ షా, జేపీ నడ్డా సహా పలువురు కేంద్ర మంత్రులు కూడా మాజీ ప్రధానికి నివాళులర్పించారు.

రాహుల్, సోనియాలు కూడా

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సోనియా గాంధీ , రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ వాద్రా, రాబర్ట్ వాద్రా ఇవాళ ఉదయం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా దేశానికి మన్మోహన్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

రేపు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

మాజీ ప్రధాని అంత్యక్రియలను పూర్తి అధికార లాంఛనాలతో రేపు నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది.

ఇక మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా 7 రోజుల సంతాప దినాలను ప్రకటించింది కేంద్రం. దీంతో ఈ వారం రోజుల పాటు అన్ని అధికారిక ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు వాయిదా పడ్డాయి. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. నేడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించారు. అలాగే విద్యా సంస్థలను కూడా సంతాప సూచకంగా మూసివేశారు.

కేంద్ర కేబినెట్ సంతాపం

ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించింది.. ఆయన దేశానికి సేవలను స్మరించుకుంది..



ఆర్థికపురోభివృద్ధికి ఆయన వేసిన బాటలే భారత్ ను నెంబర్ స్థానానికి నడిపిస్తున్నదంటూ మంత్రి వర్గం పేర్కొంది.. ఆయన లేని లోటు ఎవరూ తీర్చ లేనిదని కేబినేట్ తన సంతాప సందేశంలో పేర్కొంది.

రేపు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ బౌతికకాయం

కాంగ్రెస్ పార్టీ కీలక నేత మన్మోహన్ మరణంతో కాంగ్రెస్ పార్టీ కూడా ఏడు రోజులపాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకున్నది. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయ జెండాను సగానికి అవనతం చేశారు.. బెలగావిలో జరుగుతున్న సిడబ్ల్యుసి సమావేశంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.. ఇక రేపు ప్రజల సందర్శనార్ధం మన్మోహన్ సింగ్ బౌతికకాయాన్ని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఉంచనున్నారు.. ఇక మన్మోహన్ సింగ్ అంతిమయాత్రలో కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొననున్నారు..

ఢిల్లీకి చంద్రబాబు, రేవంత్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఢిల్లీకి వెళ్లనున్నారు.. కర్నాటకలోని బెలగావిలో ఉన్న రేవంత్ అక్కడ నుంచే ఢిల్లీకి పయనమవుతారు.. ఇక అమరావతి నుంచి హస్తినకు చంద్రబాబు వెళు తున్నారు. ఎపి, తెలంగాణ సిఎంలు మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు..

## నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు...



హైదరాబాద్, డిసెంబర్ 27 : సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాలు,జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పా ర్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

## కెటిఆర్ క్వాష్ పిటిషన్ విచారణ వాయిదా

హైదరాబాద్ : ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ విచారణను హైకోర్టు ఈ నెల 31వ తేదికి వాయిదావేసింది హైకోర్టు. అలాగే అతడిని అరెస్ట్ చేయవద్దంటూ ఈ నెల 30వరకు ఇచ్చిన అనుమతిని ఈ నెల 31 వరకు పొడిగించింది.

ఇదే సమయంలో ఎసిబిని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. నేడు కోర్టులో ఎసిబి తరుపు న్యాయవాది ఈ కేసులో కెటిఆర్ కు ఇచ్చిన మధ్యంతర బెయిల్ ను రద్దు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు.. దీనిపై కూడా ఎసిబిని కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు కోరింది. కాగా, తనపై నమోదైన ఏసీబీ కేసును కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ ఈ నెల 21న హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. తొలుత ఈ కేసును విచారించిన జస్టిస్ శ్రవణ్ కుమార్ ధర్మాసనం.. ఈ నెల 30వ తేదీ వరకు కేటీఆర్ ను అరెస్టు చేయవద్దని, అయితే విచారణ కొనసాగించవచ్చని ఆదేశించింది. ఇక ఇప్పటికే దానకిశోర్ వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. ఇక



ఏ1 కేటీఆర్, ఏ2 అరవింద్ కుమార్, ఏ3 బీఎల్ఎన్ రెడ్డిలకు త్వరలోనే నోటీసులు జారీ చేసి వారి స్టేట్మెంట్ ను ఎసిబి తీసుకోనుంది.

# చలితో ఉత్తరాది గజగజ..దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు



న్యూఢిల్లీ, జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు న మోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

# జనవరి 13 నుంచి మహాకుంభమేళా జాతర..

లక్నో: ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన పండుగ మహాకుంభమేళ జాతర.. ప్రతి 12ఏళ్లకు ఒకసారి ఈ మహాకుంభమేళ జాతర జరుగుతుంది. ఈ మహాకుంభమేళ 2025 కోసం కోట్లాది మంది భక్తులు, సాధువులు, పర్యాటకులు వస్తుంటారు. మహా కుంభమేళా 4 ప్రధాన ప్రదేశాలలో నిర్వహిస్తారు. ఈసారి కూడా జనవరి నెల నుంచి ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా జరగనుంది. వాస్తవానికి, మహాకుంభమేళా 13 జనవరి 2025 నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 26 ముగియనుంది. ఈ మహాకుంభమేళా మొత్తం 45 రోజుల పాటు కొనసాగుతుంది. మహా కుంభమేళాకు సీఎం యోగి ప్రభుత్వం పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 400 మిలియన్ల (40 కోట్ల) మంది భక్తులు పాల్గొంటారని అంచనా. ఈ మహత్తర కార్యక్రమం కోసం ఒక ఏడాది పాటుగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పుడు చివరి దశలో ఉన్నాయి.

సీసీటీవీలతో భద్రతాపరమైన ఏర్పాట్లు :

63,000 హెక్టార్లలో విస్తరించి ఉన్న విశాలమైన కుంభ్ ప్రాంతం ఉత్తరప్రదేశ్‌లో కొత్త జిల్లాగా గుర్తించారు. భారీ జేసీబీ యంత్రాలతో కొత్త వంతెనల నిర్మాణం, ఘాట్‌లను చదును చేయడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో భారీ అభివృద్ధి జరుగుతోంది. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌ను మెరుగుపరచడానికి ఈ ఘాట్‌లను అనేక విభాగాలుగా విభజించారు. 2,400 కెమెరాల ద్వారా సీసీటీవీ మానిటరింగ్ భద్రతా చర్యల కోసం 300 ఏఐ ఆధారిత కెమెరాలను అమర్చనున్నారు. యాత్రికుల స్వీకరణ కోసం ఘాట్‌లను అందమైన కాంతులతో శుభ్రం చేస్తున్నారు. 4వేల హెక్టార్ల (15 చదరపు మైళ్లు) విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఒక వేదిక వద్ద కార్మికులు అహోరాత్రులు శ్రమిస్తున్నారు.

మహాకుంభమేళ కోసం తాత్కాలిక నగరం :

2025 మహాకుంభానికి లక్షలాది మంది యాత్రికులు వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం టెంట్ సిటీని నిర్మిస్తోంది. భారత్ పవిత్ర నదుల పక్కన మహాకుంభమేళ కోసం తాత్కాలిక నగరాన్నే నిర్మిస్తున్నారు. ఇది చరిత్రలోనే అతిపెద్దదిగా చెప్పవచ్చు. 6 వారాల పాటు సాగే కుంభమేళా సమయంలో యునైటెడ్ స్టేట్స్, కెనడా ఉమ్మడి జనాభా కన్నా 400 మిలియన్ల మంది యాత్రికులు తరలివచ్చే అవకాశం ఉంది. ప్రయాగ్‌రాజ్ వద్ద నదుల మీదుగా పాంటూన్ వంతెనలను నిర్మిస్తున్నారు.

పవిత్ర గంగ, యమునా, సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఆచార స్నానంతో కూడిన పురాతన పవిత్ర జాతర జరుగుతుంది. దాదాపు 150,000 మరుగుదొడ్లు నిర్మించారు. 68వేల ఎల్ఈడీ లైటింగ్ స్తంభాలు ఏర్పాటు చేశారు. కమ్యూనిటీ కిచెన్‌లు ఒకే సమయంలో 50వేల మందికి ఆహారం అందించగలవు. మతపరమైన సన్నాహకాలతో పాటు, ప్రయాగ్‌రాజ్ ప్రధాన మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ల భారీ పోస్టర్లు నగరం చుట్టూ దర్శనమిస్తున్నాయి.




మహాకుంభమేళా అమరత్వానికి ప్రతీక :

కుంభమేళా అనేది ఒక పురాతన వేడుక. దీని మూలాలు హిందూ పురాణాలలో ఉన్నాయి. నదుల సంగమ ప్రదేశమైన సంగంలో స్నానం చేయడం వల్ల వారి పాపాలు తొలగిపోయి "మోక్షం" పొందవచ్చునని హిందువులు నమ్ముతారు. ఇతిహాసాల ప్రకారం.. దేవతలు, రాక్షసులు అమరత్వం కోసం అమృతాన్ని కలిగిన "కుంభం" కోసం పోరాడారు. యుద్ధంలో, నాలుగు చుక్కలు అమృతం భూమిపై పడ్డాయి. ఒక చుక్క ప్రయాగ్‌రాజ్‌లో పడింది. మిగిలినవి హరిద్వార్, నాసిక్, ఉజ్జయినిలో పడిపోయాయి. ఇతర మూడు ఇతర నగరాల్లో తిరిగే కుంభమేళా ఇతర సంవత్సరాలలో జరుగుతుంది. కానీ ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. అన్నింటికన్నా అతిపెద్దది. నిర్వహణ అధికారులు దీనిని "మహా" కుంభమేళాగా పిలుస్తున్నారు. అధికారుల ప్రకారం.. 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన చివరి కుంభమేళాకు 240 మిలియన్ల మంది భక్తులు వచ్చారు. "మీరు కుంభం గురించి మాట్లాడేటప్పుడు, మీరు ఖగోళ శాస్త్రం గురించి మాట్లాడాలి" అని చరిత్రకారుడు 69 ఏళ్ల హేరంబ్ చతుర్వేది అన్నారు. "బృహస్పతి ఒకే సంవత్సరంలో ఒక రాశిలోకి ప్రవేశిస్తాడు" అన్నారాయన. "అందుకే, అది 12 రాశులను పూర్తి చేసినప్పుడు అది కుంభం"గా పిలుస్తారు.

మహాకుంభమేళ కోసం నగ్న నాగ సాధువులు :

నగ్న నాగ సాధువులతో సహా కొంతమంది యాత్రికులు ఇప్పటికే వచ్చారు. వారు సాధారణంగా ధ్యానం చేసే సుదూర పర్వతాలు, అడవుల నుంచి వారాలపాటు నడిచిన సంచరించే సన్యాసులు. వారు జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే చల్లటి నదీ జలాల్లోకి తెల్లవారుజామున నడిచివస్తారు. "ప్రజలకు నా ఆశీర్వాదాలు అందించడానికి నేను ఇక్కడికి వచ్చాను" అని 90 ఏళ్ల నాగ సాధు దిగంబర్ రమేష్ గిరి, భయంకరమైన జుట్టుతో నగ్నంగా కనిపించారు. మీరు మీ మంచి హృదయంలో దేనికోసం కోరుకుంటారో అది కుంభ్‌లో లభిస్తుందని దిగంబర్ అన్నారు.

# ఆదాయం పన్ను శ్లాబ్‌ల్లో నిర్మలమ్మ మ్యాజిక్..



న్యూఢిల్లీ,ఆదాయపు పన్ను -నిర్మలా సీతారామన్ ఎ ప్రతి ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ఫిబ్రవరిలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశ పెడతారు. క్రితం ఫిబ్రవరి నెల చివరి రోజు సాయంత్రం ప్రవేశ పెడితే, తర్వాత మధ్యాహ్నానికి మార్చేశారు. ఇప్పుడు ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ సమర్పిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే కసరత్తును కలిగి ఉన్నారు. బడ్జెట్‌లో వేతన జీవుల నుంచి వ్యాపారులు, ఎగ్జిక్యూటివ్‌ల వరకూ ప్రతి ఒక్కరూ ఆదాయం పన్నులో మార్పులూ చేర్చుతారా? అన్న కోణంలో చూస్తూ ఉంటారు. అయితే కేంద్ర ఆర్థిక 2025-26 ఆర్థిక సంవత్సరంలో పట్టణ ప్రాంతాల్లో నివసించే లక్షలాది మంది పన్ను మంత్రి దారులకు రిలీఫ్ చేయాలని నిర్మలా సీతారామన్ అందించారు. పట్టణాల్లో నివసించే వారికి రూ.15 లక్షల వరకూ పన్ను పరిధి నుంచి మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంది. ఈ మధ్య తరగతి వర్గానికి అవకాశం కల్పించడంతోపాటు వస్తు వృద్ధిని ప్రోత్సహించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఇంటి అద్దెలు, పొదుపు పథకాల్లో మదుపునకు పన్ను మినహాయింపును రద్దు చేస్తూ 2020లో తీసుకొచ్చిన కొత్త ఆదాయపు పన్ను నిర్ణయించిన వారికి మాత్రమే ఈ బెనిఫిట్లు లభిస్తాయి. కొత్త ఆదాయ పన్ను విధానంలో రూ.3-15 లక్షల్లోపు ఆదాయం కల వారిపై 5-20 శాతం మధ్య పన్ను విధిస్తారు. అంత కంటే ఎక్కువ ఆదాయం ఉంటే 30 శాతం ఆదాయం చెల్లించాల్సి ఉంటుంది. రూ.3 లక్షల ఆదాయం వరకూ పన్ను రాయితీ, రూ.3-7 లక్షల్లోపు ఆదాయం కల వారు ఐదు శాతం, రూ. 7-10 లక్షల్లోపు 10 శాతం, రూ.10-12 లక్షల్లోపు ఆదాయం గల వారు 15 శాతం, రూ.12-15 లక్షల్లోపు ఆదాయం కల వారు 20 శాతం, రూ.15 లక్షలు, అంతకంటే ఎక్కువ ఆదాయం కల వారు 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. భారత పన్ను చెల్లింపుదారులు రెండు ఆదాయం పన్ను విధానాల్లో మీకు ఇష్టమైన దాన్ని ఎంపిక చేసుకోవచ్చు. వారసత్వంగా వస్తున్న పాత ఆదాయ పన్ను విధానం ద్వారా ఇంటి అద్దెలు, సూరెన్స్ ప్రీమియం చెల్లింపులు, నేషనల్ సేవింగ్స్ వంటి పొదుపు పథకాల్లో మదుపు, సొంతింటి రుణంపై వడ్డీ చెల్లింపు ఇతర పన్ను మినహాయింపు లభిస్తుంది. 2020లో తీసుకొచ్చిన కొత్త ఆదాయ పన్ను విధానంలో తక్కువ పన్ను రేట్లు ఉన్నా ప్రధాన మినహాయింపులకు అనుమతి లేదు. పన్ను తగ్గింపుతో చాలా మంది నూతన ఆదాయం పన్ను ఎంచుకుంటున్నారు. ఎంత మేరకు ప్రభుత్వం మినహాయింపునిస్తుందన్న సంగతి ఫిబ్రవరి ఒకటో తేదీన బడ్జెట్ పార్లమెంటుకు సమర్పించిన తర్వాత తెలుస్తుంది. రూ.10 లక్షల ఆదాయంపై 30 శాతం పన్ను వసూలు చేస్తున్నారు. అధిక ధరలతోపాటు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు పెంచక మధ్య తరగతి కుటుంబాలపై భారం పడుతోంది. ఇంటింటి బడ్జెట్లపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో మధ్య తరగతి ప్రజల నుంచి కేంద్రంపై ఒత్తిడి పెరుగుతోంది.

### ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవలో అంతరాయం

న్యూఢిల్లీ, రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది. ఫలితంగా గురువారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి. ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వట్లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేక పోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఐఆర్‌సీటీసీ స్పందించింది. మెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734999కు ఫోన్ చేయాలని సూచించింది. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ

# వైసీపీలో జమిలి నిర్ణయం వెనుక!

అమరావతి,కేంద్రంలోని రెండు కూటముల్లో దేనికి మద్దతు ఇవ్వాలన్న విషయంపై వైసీపీ యూటర్న్ తీసుకుంది. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అధికారం కోల్పోయింది. దీంతో సహజంగానే పార్టీపై దాడులు ప్రారంభమయ్యాయి. నాయకులు తిరోగమనం పట్టారు. ఈ పరిణామాలతో పాటు.. నాయకులకు ఎదురవు తున్న ఇబ్బందులు కూడా పార్టీని కోలుకోలేకుండా చేశాయి. దీంతో కేంద్రం నుంచి సహకారం కోరుకున్నారు. దీర్ఘకాలంగా కేంద్రంలోని బీజేపీతో అప్రకటిత స్నేహం చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో తమపై జరుగుతున్న దాడుల విషయంలో కేంద్రం స్పందిస్తుందని భావించారు. కానీ.. స్పందన రాలేదు. రాష్ట్రంలో కూడా.. బీజేపీ అధికారంలో ఉన్న నేపథ్యంలో కేంద్రంలోని పెద్దలు పెద్దగా పట్టించుకో లేదు. ఈ పరిణామాల క్రమంలోనే ఢిల్లీలో జగన్ ధర్నా, నిరసనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయనకు అనూహ్యంగా ఇండియా కూటమి నాయకుల నుంచి మద్దతు లభించింది. దీంతో వైసీపీ ఇండియా వైపు మొగ్గు చూపుతున్నట్టు చర్చ జరిగింది. దీనికితోడు.. కాంగ్రెస్ నేతృత్వం కాకుండా.. ఇంకెవరు ఇండియా కూటమికి మద్దతిచ్చినా.. తమకు అభ్యం తరం లేదన్న సంకేతాలు కూడా వైసీపీ నుంచి వచ్చాయి. దీంతో ఇక, వైసీపీ కేంద్రంలో ఇండియా కూట మి వైపు మొగ్గు చూపుతోందన్న చర్చ మొదలైంది. దీనికి కీలక నేత విజయసాయి రెడ్డి వంటి వారు కూడా.. దన్నుగా నిలిచారు. ఎందుకు ఇండియా కూటమితో ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. ఈ పరిణామం తో ఇండియా కూటమివైపు వైసీపీ మొగ్గు చూపుతోందని అంచనాలు వేసుకున్నారు. అయితే.. అనూహ్యంగా వైసీపీ ఇప్పుడు యూటర్న్ తీసుకుంది. జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలో ప్రవే శ పెట్టడానికి ముందు బీజేపీ పెద్దలు.. వైసీపీ కీలక నాయకుడు.. సాయిరెడ్డితో భేటీ అయ్యారు. ఆ తర్వాత.. ఏం జరిగిందో ఏమో.. అనూహ్యంగా జమిలి ఎన్నికలకు వైసీపీ జై కొట్టింది. రాష్ట్ర ప్రయోజనాల కోసం అం టూ.. వైసీపీ పార్లమెంటులో మద్దతు తెలిపింది. ఇది తక్షణ అవసరం అంటూ.. రాజ్యసభలో సాయిరెడ్డి కూడా చెప్పుకొచ్చారు. దీంతో జమిలిని వ్యతిరేకిస్తున్న ఇండియా కూటమికి వైసీపీ దూరం జరిగినట్టు స్పష్టమైంది. మొత్తంగా కూటమికి మద్దతు ఇచ్చే విషయంలో యూటర్న్ తీసుకోవడం.. వెనుక కేసుల వ్యవహారాలే ఉన్నాయన్నది రాజకీయ వర్గాల టాక్!!




# సంధ్య థియేటర్ ఇష్యూ చల్లబడుతోందా?



హైదరాబాద్,మొన్న ఉన్న వేడి నిన్న ఉండదు. నిన్న ఉన్న రచ్చ ఇవాళ ఉండదు. ఇవాళ ఉన్నంత హడావుడి మరో రెండ్రోజులు అయితే ఉండదు. అది పొలిటికల్ ఇష్యూ అయినా..మరేదైనా ఘటన అయినా..డే బై డే సిచ్యువేషన్ ఛేంజ్ అవుతూనే ఉంటుంది. రెండ్రోజుల క్రితం వరకు పీక్ లెవల్‌లో ఉన్న సంధ్య థియేటర్ ఇష్యూ..స్లోగా తీరం వైపు దూసుకొస్తున్నట్లే కనిపిస్తోంది. డ్యామేజ్ కంట్రోల్ కోసం కాంగ్రెస్ పార్టీ..ప్రభుత్వాన్ని ప్రసన్నం చేసుకునేందుకు సినీ ఇండస్ట్రీ ఎవరి ఎత్తుల్లో వాళ్లున్నారు. ఈ ఓవరాల్ ఎపిసోడ్‌లో తగ్గిందెవరు.? నెగ్గిందెవరు.? వాట్ నెక్స్ట్.?

కాంగ్రెస్ సర్కార్ వర్సెస్ టాలీవుడ్..

15 రోజులుగా రాష్ట్రంలో ఒకటే హాట్ టాపిక్. అదే సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట ఘటన. రేవతి అనే మహిళా స్పాట్‌లో చనిపోవడం.. ఆమె కొడుకు చావు బతుకుల మధ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతుండటం..ఆ తర్వాత అల్లు అర్జున్ అరెస్ట్..బెయిల్..రిలీజ్..ఇలా నేషనల్ టాపిక్ అయిపోయింది. తర్వాత నోటీసులు..పోలీస్ విచారణ అంటూ డైలీ ఎపిసోడ్ లాగా కంటిన్యూ అవుతోంది. ఈ నేపథ్యంలో వరుసగా జరుగుతోన్న పరిణామాలు కాంగ్రెస్ సర్కార్ వర్సెస్ టాలీవుడ్‌గా మారాయి. అల్లు అర్జున్‌తో పాటు టాలీవుడ్ పెద్దలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ విధంగా వార్నింగ్ కూడా ఇచ్చారు. అయితే తాను కూడా తగ్గేదేలే అన్నట్లుగా అల్లు అర్జున్ కూడా సీఎం రేవంత్‌కు ఇండైరెక్టుగా కౌంటర్ ఇవ్వడంతో వ్యవహారం మరింత సీరియస్ అయ్యింది. అయితే రోజులు గడుస్తున్నా కొద్ది..ఈ ఇష్యూ మెల్లిగా చల్ల బడుతున్నట్లు కనిపిస్తోంది. అటు ప్రభుత్వం నుంచి..ఇటు సినీ ఇండస్ట్రీ, అల్లు అర్జున్ ఫ్యామిలీ నుంచి సమస్యను కొలిక్కి తెచ్చేలా ఒక్కో అడుగు ముందుకు పడుతోంది.

పజల్లోకి రాంగ్ ఇండికేషన్ వెళ్లే ప్రమాదం ఉందని భావన..!

అల్లుఅర్జున్ ఇష్యూలో అధికార కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్‌తో పాటు మిగతా పార్టీలన్నీ కామెంట్స్ చేస్తున్నాయి. ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడుతున్నారు అపోజిషన్ లీడర్లు. ఈ వ్యవహారం పొలిటికల్ టర్న్ తీసుకోవడంతో..కాంగ్రెస్ పార్టీ అలర్ట్ అయింది. కొందరు నేతలు అల్లుఅర్జున్‌తో పాటు సినీ ఇండస్ట్రీపై అగ్రెసివ్‌గా మాట్లాడిన తీరుపై పార్టీ ప్రభుత్వ పెద్దలు ఆరా తీశారట. పాపులర్ సినీ హీరో కావడంతో వారి అభిమానులతో పాటు ప్రజల్లోకి రాంగ్ ఇండికేషన్ వెళ్లే ప్రమాదం ఉందని భావిస్తున్నారట. అల్లుఅర్జున్ ఎపిసోడ్‌లో కాస్త వెనక్కి తగ్గడం బెటరనే ఆలోచనకు ప్రభుత్వ పెద్దలు వచ్చారట. అల్లుఅర్జున్ ఇష్యూలో ఇక నుంచి ఎవరూ అగ్రెసివ్‌గా మాట్లాడొద్దని, విమర్శలు చేయొద్దని కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడి పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెట్టొద్దని చెప్పినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా సైలెంట్ అయిపోయారట.

రేవతి ఫ్యామిలీకి రూ.2 కోట్ల సాయం..

ఇక అటు అల్లుఅర్జున్ ఫ్యామిలీ, సినీ ఇండస్ట్రీ కూడా ఈ వ్యవహారాన్ని చక్కబెట్టే ప్రయత్నంలో పడింది. మరోవైపు జైలు నుంచి రాగానే అల్లుఅర్జున్ ఇంటికి క్యూకట్టి పరామర్శించిన సినీ ఇండస్ట్రీ పెద్దలంతా ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సీరియస్ అయిన తర్వాత పునరాలోచనలో పడ్డట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిని కలిసేందుకు ప్రయత్నాలు చేస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది. మరోవైపు ఫిల్మ్ డెవలప్ మెంట్ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు సీఎం రేవంత్ ఆదేశాలతో రంగంలోకి దిగారు. రేవతి కుటుంబాన్ని చికిత్స పొందుతున్న బాలుడిని ఆస్పత్రికి వెళ్లి అల్లు అరవింద్, దిల్‌రాజు పరామర్శించారు. 2 కోట్ల రూపాయల సాయం అందజేశారు. సినీ ఇండస్ట్రీ పెద్దలంతా సీఎం రేవంత్ రెడ్డిని కలిసేందుకు రెడీ అవుతున్నారు. సినిమా టికెట్ల రేట్లు పెంచుకునే వెసులుబాటుతో పాటు బెనిఫిట్ షోలకు అనుమతివ్వబోమని సీఎం ప్రకటించడంతో టాలీవుడ్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. మరీ ముఖ్యంగా దిల్‌రాజు నిర్మించిన గేమ్‌ఛేంజర్, సంక్రాతికి వస్తున్నాంతో పాటు బాలకృష్ణ నటించిన డాకూ మహరాజ్ సంక్రాతికి విడుదల అవుతున్నాయి. భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ సినిమాలకు టికెట్ల రేట్లు పెంచుకునే అవకాశంతో పాటు బెని ఫిట్ షోలకు అనుమతి ఇవ్వకపోతే చాలా నష్టపోతామని అంటున్నారు. అందుకే ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా దిల్‌రాజ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమై మ్యాటర్ సెటిల్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా సీరియస్‌గా పీక్ లెవల్ తుపాన్‌గా కొనసాగిన సంధ్య థియేటర్ ఘటన ఇప్పుడు తీరం దాటుతున్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం క్రమంగా మెత్త బడుతుండగా.. అల్లుఅర్జున్ సహా టాలీవుడ్ అంతా ప్రభుత్వాన్ని ప్రసన్నం చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. అయితే ఈ ఓవరాల్ ఎపిసోడ్‌లో తగ్గిందెవరు..నెగ్గిందెవరనేది మాత్రం ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది.

# అన్నామలై సంచలన ప్రకటన..

తమిళనాడు: తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై రాజకీయ శపథం చేశారు. గురువారం రాజకీయంగా సంచలన ప్రకటన చేశారు. తమిళనాడులో అధికార డీఎంకే పార్టీని గద్దె దించేదాకా పాదరక్షలు ధరించనని సవాల్ విసిరారు. అన్నామలై ప్రకటనతో తమిళనాడు రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. అన్నా యూనివర్సిటీ లైంగిక వేధింపుల కేసులో పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు 6 సార్లు కొరడాతో కొట్టుకుంటానని మీడియా సమావేశంలో వెల్లడించారు. అంతేకాకుండా 48 రోజులు ఉపవాసం ఉండబోతున్నట్లు తెలిపారు. మరింత స్వరం పెంచి.. డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు తాను పాదరక్షలు ధరించనని శపథం చేశారు. తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై ఇద్దరు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయంటూ విపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. మరోవైపు బాధితురాలి ఫొటో, ఆమె వివరాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ పరిస్థితులు ప్రతిపక్షాలకు మరింత కోపం తెప్పించాయి. పోలీసుల వైఫల్యం కారణంగానే ఇంటర్నెట్‌లో బాధితురాలి వివరాలు చక్కర్లు కొడుతున్నాయని మండిపడ్డాయి. విపక్షాల విమర్శలతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. బాధితురాలి వివరాలను సోషల్ మీడియాలో పంచుకున్న వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధపడుతున్నారు. అంతేకాకుండా వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అధికార డీఎంకే ప్రభుత్వంపై మండిపడ్డారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో తమిళనాడు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు నిలయంగా, నేరస్థులకు స్వర్గధామంగా మారిందని విమర్శించారు. బాధితురాలి పేరు, ఫోన్ నంబర్, ఇతర వ్యక్తిగత వివరాలను వెల్లడించినందుకు రాష్ట్ర పోలీసులపై మండిపడ్డారు. "ఎఫ్ఐఆర్ పబ్లిక్ డొమైన్‌లోకి



ఎలా ప్రవేశించింది? ఎఫ్ఐఆర్‌ను లీక్ చేయడం ద్వారా మీరు బాధితురాలి గుర్తింపును బయటపెట్టారు. ఎఫ్ఐఆర్‌లో బాధితురాలిని ప్రతికూలంగా చూపించారు. ఇలాంటి ఎఫ్ఐఆర్ రాసి లీక్ చేసినందుకు పోలీసులు, డీఎంకే సిగ్గుపడాలి" అని అన్నామలై ధ్వజమెత్తారు. నిర్భయ ఫండ్ ఎక్కడికి పోయింది? అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో సీసీటీవీ కెమెరా ఎందుకు లేదు? అని ప్రశ్నించారు. అంతేకాకుండా డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు తాను పాదరక్షలు ధరించనని ప్రకటించారు. డీఎంకే రాజకీయాలతో తాను విసిగిపోయానని.. తమిళనాడులో డర్టీ పాలిటిక్స్‌కు స్వస్తి పలకాలని అన్నారు. "ఇకపై ప్రజా నిరసనలు ఉండవు.. ఎందుకంటే మీరు నిరసనకు గుమిగూడిన బీజేపీ కార్యకర్తలందరినీ అరెస్టు చేసి వారిని కళ్యాణ మండపంలో ఉంచుతారు. అందుకే రేపటి నుంచి కార్యకర్తల ఇళ్ల ముందు నిరసనలు చేపడతారు" అని అన్నామలై తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com